# రాత్రి నుండే జమకానున్న రైతు "భరోసా"






తెలంగాణ బ్యూరో, జనవరి 26 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించిన సాయం పై లబ్ధిదారులైన రైతులు, భూమిలేని కూలీలలో ఉత్కంఠ నెలకొంది. తమకు ప్రభుత్వం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం ఎప్పుడు అందుతుందోనని వారు ఆసక్తిగా ఎదురుచూపులు పడుతున్నారు. ఆ పథకాల డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లలోకి అర్ధరాత్రి నుంచి జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. రైతు భరోసా కింద పంట సాగు చేస్తున్న అన్నదాతలకు ఎకరాకు రూ. 6వేలు అకౌంట్లలో జమకానున్నాయి. అలాగే ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు కూడా రూ.6వేలను అకౌంట్లలో వేయనున్నారు. ఆదివారం సెలవు కావడంతో అర్ధరాత్రి 12 గంటల తర్వాత లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ కానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్ నుంచి ఎకరాకు రూ.6 వేల చొప్పున ఏడాదికి రూ.12 వేలు రైతు భరోసా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో మాదిరిగానే తొలి రోజు ఎకరంలోపు, ఆ తర్వాత ఎంకరంన్నర, రెండెకరాలు ఇలా విడతల వారీగా ఈ కుబేర్ విధానం ద్వారా ఖాతాల్లో నగదు జమ అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం ఒకేసారి ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను లాంచనంగా ప్రారంభించింది. పథకాల లబ్ధి కోసం లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున రేపటి నుంచి మార్చి వరకు లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగించనుంది. ఈ నాలుగు పథకాలు ఆదివారం ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూరు శాతం అమలు చేస్తారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా సహాయం, భూమిలేని నిరుపేదలకూ, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం అందించనుంది. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందడం, గతంలో బ్యాంక్ ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్సీ కోడ్ తప్పుపడటం, ఖాతా నిర్వహణ లేకపోవడం వంటి సమస్యలను సరిచేసుకొనేందుకు అవవసరమైన పత్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద సమర్పించేందుకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈ వివరాలను పరిశీలించి అర్హులకు పెట్టుబడి సాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇటీవలే రాష్ట్రంలో గ్రామాల వారీగా చేపట్టిన సర్వేలో నంబర్ల వారీగా గుర్తించిన సాగుకు పనికిరాని భూముల విస్తీర్ణం వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు పోర్టల్ నుంచి తీసివేస్తున్నారు. తహశీల్దార్లు, సీసీఎల్ఏకు చెందిన జాబితాల్లోనూ ఈ వివరాలు పొందుపరుస్తున్నారు. కేవలం సేద్యం చేయడం లేదని మాత్రమే జాబితాలో పేర్కొంటారు కానీ పట్టా భూముల వివరాల్లో ఎలాంటి తేడాలు ఉండవు. ఒకే సర్వే నంబరులో కొంత సాగుయోగ్యమైనది, మరికొంత సాగుకు యోగ్యం కాని భూమి ఉన్నప్పుడు ఆ వివరాలను తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు విభజిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ పని పూర్తి చేసి రైతులకు రైతు భరోసా పంపిణి చేపడుతారు.

## ప్రతీ అధికారి మన్ననలు పొందేలా పనిచేయాలి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, జనవరి 26 (తీన్మార్ న్యూస్): హైడ్రాలోని ప్రతీ అధికారి ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025వ సంవత్సరం హైడ్రాకు ఎంతో కీలకమైనదని చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, ప్రభుత్వ భూములతో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన భూములను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రజాస్వామ్య హక్కుల గౌరవమిస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు పని చేసి వారి మన్ననలు అందుకోవాలని హైడ్రా అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అంతేగాక ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.

## గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళా

### మేళా ఇంచార్జీ ఖలీద్ అహ్మద్ వెల్లడి

### మేళా బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో, జనవరి 26 (తీన్మార్ న్యూస్): అగ్రికల్చర్, హార్టీకల్చర్ ఉత్పత్తులతో 17వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా ఇంచార్జీ ఖలీద్ అహ్మద్ తెలిపారు. ఆదివారం మంత్రులు నివాసంలో గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మీన్ బాషా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో గురువారం నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు 5 రోజుల పాటు ప్రదర్శన ఉంటుందన్నారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళాను ప్రదర్శిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్స్‌తో 150 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మెడిసినల్, కిచెన్, అవుట్ డోర్, బల్బ్, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శిస్తామని వివరించారు.

## మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు ప్రత్యేక అధికారులు

తెలంగాణ బ్యూరో, జనవరి 26 (తీన్మార్ న్యూస్): పదవీకాలం ముగిసిన మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ లో 129 మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు ఆదివారంతో పాలకవర్గం పదవీకాలం ముగియనుండగా కరీంనగర్ కార్పోరేషన్ ఈ నెల 28 తో ముగియనుంది. దీంతో నేటి నుంచి మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లనున్నాయి. దీని కోసం మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనికి సంబంధించి అధికారుల జాబితాను ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలు ఉండగా ఇటీవల మరో 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసింది. వీటిల్లో గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్, ఖమ్మం, అచ్చంపేట, కొత్తూరు, నకిరేకల్, సిద్దిపేట, జడ్చర్ల మున్సిపాలిటీలకు మాత్రం 2021లో ఎన్నికలు జరగడంతో వీటి పదవీకాలం మరో సంవత్సరం మిగిలి ఉంది. ఇందులో ఏజెన్సీ పరిధిలో ఉన్న మరో నాలుగు మున్సిపాలిటీలైనా పాల్వంచ, మణుగూరు, మందమర్రి, జహీరాబాద్‌లకు ఎన్నికలు నిర్వహించలేదు.

## 76వ గణతంత్ర దినోత్సవం జరుపుకున్న భారత్

న్యూ ఢిల్లీ, జనవరి 26 (తీన్మార్ న్యూస్): దేశం ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంది. ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము న్యూ ఢిల్లీలోని కర్తవ్య పథ్ నుండి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడంలో జాతికి నాయకత్వం వహించారు. జాతీయ యుద్ధ స్మారక స్థూపాన్ని సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ మరణించిన వీరులకు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించడంతో వేడుక ప్రారంభమైంది. పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్సవ బగ్గీలో కర్తవ్య పథానికి చేరుకున్నారు. 105-మి.మీ లైట్ ఫీల్డ్ గన్స్ ఉపయోగించి 21-గన్ సెల్యూట్‌తో జాతీయ జెండాను ఆవిష్కరించారు, తర్వాత జాతీయ గీతం ఆవిష్కృతమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల సంగీత వాయిద్యాలతో 300 మంది సాంస్కృతిక కళాకారులు సారే జహాన్ సే అచ్ఛా వాయిస్తూ కవాతును తిలకించారు. ధ్వజ్ నిర్మాణంలో 129 హెలికాప్టర్ యూనిట్ నుండి %వీఱ-17 1ఎ% హెలికాప్టర్ల ద్వారా పూల రేకుల వర్షం కురిపించారు. ట్యాంక్ %ు%-90 (భీష్మ), %చీూ+% క్షిపణి వ్యవస్థతో పాటు %దీవీూ%-2 శరత్, బ్రహ్మోస్, పినాకా మల్టీ-లాంచర్ రాకెట్ సిస్టమ్, అగ్నిబాన్ మల్టీ-బ్యారెల్ రాకెట్ లాంచర్, ఆకాష్ వెపన్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ యుద్ధభూమి నిఘా వ్యవస్థ, ఆల్-టెర్రైన్ వెహికల్ (ఛేటక్ వెహికల్) , మరియు లైట్ స్పెషలిస్ట్ వెహికల్ (బజరంగ్) ప్రదర్శనలో ఉన్నాయి కర్తవ్య మార్గం.

## పద్మ అవార్డులపై డిప్యూటీ సీఎం భట్టి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 26 (తీన్మార్ న్యూస్): పద్మ అవార్డులలో కేంద్రం ఫెడరల్ స్ఫూర్తికి బిన్నంగా వ్యవహరించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డులపై స్పందించిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, అస్తిత్వానికి, ఆత్మగౌరానికి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, సమాజం కోసం, కలల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఐదుగురు పేర్లను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సిఫారసు చేసిందని, వాటిని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. ఒక్కరికి కూడా అవార్డు ఇవ్వకపోవడం శోచనీయమని, వీరిలో ఒక్కరికి కూడా అర్హత లేదా? ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రజాయుద్ధ నౌక గద్దర్, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయదీర్ తిరుమల రావు లాంటి వారి పేర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిందని తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తి కి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఐదుగురిలో ఒక్కరికి కూడా అవార్డులు ఇవ్వకపోవడం అన్యాయమని మండిపడ్డారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన వారికి ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం సూచించిన వారికి ఇవ్వకపోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ ఇవ్వడం అభినందనీయమని భట్టి అన్నారు.


## రాష్ట్రపతి భవన్లో "ఎట్ హెూమ్" రిసెప్షన్

న్యూ ఢిల్లీ, జనవరి 26 (తీన్మార్ న్యూస్): ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో 'ఎట్ హెూమ్' రిసెప్షన్‌ను ఏర్పాటు చేశారు. రిసెప్షన్‌కు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్‌ఖర్ ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ముఖ్యమైన ప్రముఖులతో పాటు, వివిధ రంగాలలో విశేష కృషి చేసిన అనేక మంది ప్రముఖులు ప్రభుత్వం యొక్క వివిధ అభివృద్ధి కార్యక్రమాల లబ్ధిదారులతో స్థలాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కళాత్మక, సాంస్కృతిక అంశాలను అతిథులు ఆస్వాదించారని రాష్ట్రపతి తెలిపారు.

## వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి







బోల్తా పడింది. ఈ క్రమంలో లారీలోని ఐరన్ రాడ్లు ఆటోలపై పడ్డాయి. దీంతో ఆటోలు నుజ్జునుజ్జయ్యాయి. ఇనుప రాడ్లు మీద పడటంతో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో డ్రైవర్ కాలు కూడా విరిగిపోయింది. ఇనుప రాడ్ల కింద మరికొందరు వ్యక్తులు ఉన్నట్లుగా తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లా లలితానగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

## శ్రీచైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు

మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తున్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండటంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన(%వఞజూఱతీవఎ%) ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారులు మాదాపూర్ (ఖానామెట్) లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నెక్లెస్ రోడ్డులో మహా హారతి

మొదటి పేజీ తరువాయి



భాగంగా ఏర్పాటు చేసిన బాణాసంచా పేలుళ్లలో అపశృతి సంభవించింది. హుస్సేన్ సాగర్‌లో రెండు పడవల్లో అగ్నిప్రమాదం జరిగింది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు వ్యాపించాయి బోట్ల దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ప్రమాద సమయంలో పడవల్లో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం నుంచి క్షేమంగా వారంతా బయటపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీజేపీ ఎంపీలు, ప్రముఖులు ఉన్నారు. ఏడేళ్లుగా భరతమాతకు హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బోట్లలో ఉన్న పలువురికి గాయాలు అయ్యాయి.

## మ్యానిఫెస్టోలో ఉందా.. ఎన్నికల ప్రచారంలో చెప్పారా..?




హైదరాబాద్, జనవరి 26 (తీన్మార్ న్యూస్): రిపబ్లిక్ డే సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు ముందుగా మండలానికి ఒక పైలట్ గ్రామంలోనే వంద శాతం అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. మండలానికి ఒక గ్రామంలోనే అమలు చేస్తామని మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా.. అని, మండలానికి ఒక గ్రామంలోనే అని మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా.. అని, మండలానికి ఒక గ్రామంలోనే అని మీ ఎన్నికల ప్రచారం చేశారా.. అని భట్టిని కేటీఆర్ ప్రశ్నించారు. మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా.. అని, మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా.. అని నిలదీశారు. ఎన్నికల్లో నాడు అందరికీ అన్నీ అని నేడు కొందరికే కొన్ని పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలప్పుడు రాష్ట్రంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలను ఊదరగొట్టి వన్ ఇయర్ తరువాత వన్ విలేజ్ అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని కేటీఆర్ విమర్శించారు. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేళ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తరువాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరన్నారు. గుర్తుపెట్టుకోండి. పథకాలు రాని గ్రామాల్లో రేపటి నుంచి ప్రజా రణరంగమే అంటూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## అధికారిక, వాణిజ్య రంగాల్లో ఒకేలా ఇండియన్ స్టాండర్డ్ టైమ్

న్యూ ఢిల్లీ, జనవరి 26 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అధికారిక, వాణిజ్య రంగాల్లో ఒకేలా ఇండియన్ స్టాండర్డ్ టైమ్ ను వినియోగించడాన్ని తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వినియోగదారుల మంత్రిత్వ శాఖ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 14 వరకు ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. ఎవరైనా కూడా ఈ నిర్ణయంపై తమ అభిప్రాయాలను పంచకోవచ్చు. సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. కేంద్రం తాజాగా తీసుకొచ్చిన ఈ ప్రతిపాదన ప్రకారం కామర్స్, రవాణాశాఖ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లీగల్ కాంట్రాక్ట్స్, ఆర్థిక కార్యకలాపాలతో పాటు అన్ని రంగాలకు ఈ ఐఎస్టీ సమయాన్ని పాటించడం తప్పనిసరి చేస్తుంది. అధికారిక, వాణిజ్య పరంగా ఐఎస్టీ సమయ కాకుండా ఇతర సమయాన్ని పాటించడాన్ని నిషేధించడం, ప్రభుత్వ కార్యాలయాలు, ఇన్స్టిట్యూషన్లలో తప్పనిసరిగా ఐఎస్టీ సమయాన్ని ప్రదర్శించడం లాంటి కీలక నిబంధనలు తాజాగా తీసుకొచ్చిన ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. జాతీయ మౌళిక సదుపాయలు, టెలికమ్యూనికేషన్స్ బ్యాంకింగ్, డిఫెన్స్, 5జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి రంగాల్లో కచ్చితమైన సమయాన్ని పాటించాలనే ప్రయత్నంలో భాగంగానే తాజాగా ఈ ప్రతిపాదన వచ్చింది. స్ట్రాటాజిక్, నాన్ స్ట్రాటాజిక్ రంగాల్లో నానోసెకండ్ల కచ్చితత్వంతో సమయాన్ని పాటించడం అత్యంత అవసరమని ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి అన్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఖగోళ శాస్త్రం, నేవిగేషన్, శాస్త్రీయ పరిశోధన లాంటి ప్రత్యేకమైన రంగాలకు మాత్రం ఈ సమయ పాలనపై మినహాయింపు ఉండనుంది. వినియోగదారుల వ్యవహారాల విభాగం నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ అండ్ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ తో కలిసి పటిష్టమైన సమయ విధానాన్ని, దానికి సంబంధించిన యంత్రాంగాన్ని అభివృద్ధి చేయనుంది. ఎవరైన ఈ ఐఎస్టీ సమయ పాలనకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి జరిమానా కూడా ఉండనుంది. కేంద్రం తీసుకున్న ఈ డ్రాఫ్టింగ్ రూల్స్పై ఫిబ్రవరి 14 వరకు ప్రజలు దీనిపై సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ వీటిని స్వీకరించనుంది.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా వర్శిటీలకు వరాల జల్లులు



మొదటి పేజీ తరువాయి

ఏజ్ లిమిట్ పెంచనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోని అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సీఎం యూనివర్శిటీలను సమాజానికి కావాల్సిన నాయకత్వాన్ని తయారు చేసే వేదికలుగా తయారు చేస్తామని అన్నారు. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ అమలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు వేదిక మీది నుంచి జారీ చేస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరనున్న పేదోడి సొంత ఇంటి కల
- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం భూపాలపల్లి మండలం రాంపురం, గణపురం మండలం బుర్రకాయలపల్లి గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు వంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు. ప్రజల ఆశీర్వదించి ఎన్నకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సంవత్సరకాలం లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రు-ణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని సూచించారు. అందరికి సంక్షేమ పథకాలు అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని క్యాబినెట్ నిరంతరం కృషితో సంక్షే మ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరే విధముగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 55 ఉద్యోగాలు నియామకం చేపట్టినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో 13 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఒకే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు.

పేదవానికి పదేండ్ల క్రితం పక్కా ఇళ్ళు నిర్మించామని మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. 16 నుండి 20వ తేదీ వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ, తదుపరి 21 నుండి 24 వరకు జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వ్యక్తులు నుండి దరకాస్తులు తీసుకున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు మంజూరు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లుతో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతుందని ప్రభుత్వం అర్హులైన ప్రజలకు 5 లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. రైతు భరోసాకు సాగుకు అనుకూలమైన ప్రతి ఎకరాకు సంవత్సరానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూమి లేని వ్యవసాయ కూలీలకి 12 వేలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు పూర్తి చేసిన భూమి లేని కుటుంబాలు అర్హులని తెలిపారు. ఈ నాలుగు పథకాలకు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

రాంపురం
ఇందిరమ్మ ఇండ్లు
రైతుభరోసా
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
రేషన్ కార్డులు
బుర్రకాయల గూడెం
ఇందిరమ్మ ఇండ్లు114 మందికి,
రైతుభరోసా 470 మందికి,
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 మందికి, 32 మందికి రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు ప్రతులు అందచేశారు.

ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసిల్దారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, వైస్ ప్రెసిడెంట్ రాజేందం పాల్గొన్నారు.




## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### కెయు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్

### ముగిసిన రెండు రోజుల శిక్షణ శిబిరం




హనుమకొండ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): యువత మత్తుకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. ఈసం నారాయణ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో మత్తు మరియు మాదకద్రవ్యాల నియంత్రణ పై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల నుండి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ఈరోజు ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా, శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా. ఈసం నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువగా యువత ఉన్న దేశం భారతదేశం అని, యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఎంతో శక్తి యుక్తులు ఉన్న యువత వారి నైపుణ్యాలను వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా మలుచుకోవాలని, మత్తుకు మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన%శ్రీ% శిక్షణ కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డా . వాళ్ళాల పృథ్వీరాజ్ వివిధ రోల్ ప్లేస్, చాట్ ప్రజెంటేషన్ ద్వారా కమ్యూనిటీ మొబైలైజేషన్ పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా యువత పని చేయాలని, మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనీ సూచనలు చేశారు యాంటీ నార్కోటిక్స్ సి . ఐ. రవీందర్ మాట్లాడుతూ పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే ఏలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువతను కోరారు. క్షేత్ర పర్యటనలో భాగంగా యువతీ యువకులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సైకియాట్రిస్టు డిపార్ట్మెంట్ లోని డా సాయికిరణ్, ప్రొఫెసర్ మురళి, డా .నవీన్ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న డ్రగ్స్ అడిక్టెడ్ రోగులను సందర్శించి డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ , హాస్టల్స్ డైరెక్టర్ డా.ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, నెహ్రూ యువ కేంద్ర సూపర్డెంట్ బానోతు దేవిలాల్, న్యాయవాది బానోతు మహేందర్, యాస్మీన్ బి ఈ డి కళాశాల అధ్యాపకులు సింగారం ప్రవీణ్ , టీమ్ లీడర్ చిట్యాల రాజు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి శిక్షణ పొందిన 25 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు






హనుమకొండ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ దంపతులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీ.ఎఫ్.వో. లావణ్య, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, తదితరులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా విద్యారణ్య సంగీత కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన చిన్నారులు జాతీయ భావాన్ని పెంపొందించే గీతాలకు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, కళాకారులను కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు దోర్నాల రాజేందర్, సత్యనారాయణ రెడ్డి, రామ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈ వి శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## నాలుగో బెటాలియన్ ఆవరణలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మామునూరు, జనవరి 26 (తీన్మార్ న్యూస్): మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ బి రాంప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెటాలియం లో వివిధ హోదాల్లో విధులను నిర్వర్తిస్తున్న వారికి వచ్చిన అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట పథకాలను కమాండెంట్ చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 26న భారత జాతీయ జెండాను ఎగరవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని, మరియు రాజ్యాంగ రచనకు డా.బి. ఆర్. అంబేద్కర్ మరియు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించి అనేక సవరణల అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ శ్రీ ఎమ్ ఐ సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, రవి, సర్వర్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ మరియు అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



వరంగల్ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 76వ ఘనతంత్ర వేడుకలు



ములుగు జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినోత్సవవేడుకలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ములుగు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు, మరియు ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి శ్రీమతి బడే నాగ జ్యోతి,పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పునాదుల మీద దేశం నడు-స్తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం ఈరోజు భారతదేశము సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్,రామ సాయం శ్రీనివాస్ రెడ్డి, గై అశోక్, ఇర్ప విజయ, గొట్టిముక్కల.ఈశ్వరి, ప్రదీప్ రావు, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, వేల్పుల సత్యనారాయణ, గరిగె రఘు, గొర్రె సమ్మయ్య, బైకాని ఓదెలు, దూడబోయిన శ్రీనివాస్, ఎండి యూనిస్, కోల వెంకన్న, కళాలి అనిల్, రాస మల్ల సురేందర్, అజ్మీర యశ్వంత్, దొడ్డ వెంకటరెడ్డి, గండ్రాతి దామోదర్, దాసరి రమేష్, కుమార్, పాలెపు శ్రీనివాస్, బైకాని సాగర్, పోరిక విజయరాం నాయక్, దుర్గం రమణయ్య, మాదం సాగర్, రామ్ దాస్,కోగిల మహేష్,ఆది రెడ్డి,ముడతనపల్లి మోహన్, చిట్టిబాబు,బూజారవు,చంద్రబాబు, రఘు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): ఆదివారం, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రధాన సమావేశ మందిరంలో సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, అడ్మినిస్ట్రేషన్ అధికారి మన్సూర్, వివిధ శాఖల చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు వారి కుటుంబ సమేతంగా, సంబంధిత ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే తమ ధ్యేయం

**అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటాం**

**ప్రభుత్వ పథకాలపై ఆందోళన వద్దు**

**ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తాం**

**నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన మంత్రి సీతక్క**



ములుగు జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): పేదల సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, గతంలో కాకుండా నేడు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హత జాబితాను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హులు ఆందోళన చెందవద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందని పక్షంలో అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతరంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, విడతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామాలలోని ప్రజలు సహకరిస్తేనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి అవుతుందని, కొందరు రాజకీయ పార్టీల నాయకులు కావాలనే గొడవలు సృష్టిస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని అన్నారు. గ్రామాలలో జరుగుతున్న గ్రామ సభలను ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని, కడుపు నిండిన వారికి కాకుండా కడుపు మంటతో ఉన్న వారికే సంక్షేమ ఫలాలను అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని, రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ విడతల వారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. జీవంతరావుపల్లి గ్రామంలో 995 మందికి రైతు భరోసా, 4 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 125 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు 119 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కొమురయ్య , డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, తహసిల్దార్ విజయ భాస్కర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ

**నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క**



గోవిందరావు పేట, జనవరి 26 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావు పేట మండలం రాఘవపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలందరు కలిసి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లు గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ సురేష్ కుమార్, తహసిల్దార్ సృజన, ఎంపి డి ఓ జవహర్ రెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా

**ఘనంగా పురపాలక వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనం**

**ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్**





ఆత్మకూర్ జనవరి 26 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం రోజు మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం కాలపరిమితి ముగియడంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్లు సిబ్బంది అధికారులు తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేయడం జరిగిందన్నారు ప్రజాప్రతినిధిగా తమ వంతు బాధ్యతలు నిర్వహించినట్లు వార్డ్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఆత్మకూర్ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా పట్టణాన్ని అభివృద్ధి చేయాలని మా వంతుగా కృషి చేశామని అన్నారు పారిశుద్ధ్య పనులు వీధిలైట్లు మురుగు కాలువలు సిసి రోడ్లు సామూహిక మరుగుదొడ్లు పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు అయినా ఇంకా ఆశించినంత పనులు చేయలేదని అన్నారు పట్టణంలోని వివిధ వార్డులో అభివృద్ధి పనుల విషయంలో అధికారులను ఏమైనా ఇబ్బందులు పెట్టడం అంటే అది కూడా ప్రజల పనుల కోసం తప్ప వ్యక్తిగతంగా కాదని మీరు భావించాలని కోరారు మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది చక్కటి సహకారాన్ని అందించాలని వారి సేవలో మరువలేమని పేర్కొన్నారు అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులను కోఆప్షన్ సభ్యులను అధికారులు సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి మెమోటోను బహుకరించారు. అనంతరం పాలకవర్గాన్ని మున్సిపల్ అధికారులు సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, సిబ్బంది పురా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.డి.ఓ.సి లో సాంస్కృతిక కార్యక్రమాలు

మహబూబాబాద్ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఐ.డి.ఓ.సి లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటుగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా పలు విద్యాసంస్థల చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు గేయ నృత్యాలతో ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థుల ప్రదర్శనలను మెచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మనం స్వేచ్ఛగా జీవించటానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులందరినీ, వారు చూపిన దేశభక్తిని స్మరించుకోవాలని, ఉత్తమ పౌరులుగా అందరికి ఆదర్శ వంతంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









# జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండా ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల, జనవరి 26 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం శనివారంతో ముగియగా ఆదివారం రోజున హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను,కో అప్షన్లను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మీపై నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా, పారదర్శకంగా ఐదేళ్లు సేవలందించిన కౌన్సిలర్లను అభినందించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. పరకాల పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, మోసాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని, మరోసారి పరకాల మున్సిపాల్టీపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 26 (తీన్మార్ న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సాంస్కృతక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి హై స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






ఆత్మకూర్ జనవరి 26 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక విశ్వభారతి హైస్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు భారతదేశ ప్రముఖుల వేషధారణ ప్రజలను ఆకర్షించే విధంగా ఆకట్టుకున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీటింగ్ కాపీలు పంపిణీ

ఆత్మకూర్ జనవరి 26 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో ఆదివారం రోజు రైతు భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలనుతన రేషన్ కార్డులను రైతు భరోసా ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ మక్తల్ యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ ఆత్మకూరు మండలం ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి తాసిల్దార్ చాంద్ పాషా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ వివిధ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



“ఫోన్ కొని 4 ఏళ్లు దాటింది. ఒక్క గీత కూడా పడలేదు. బ్యాటరీ బ్యాకప్ కూడా పర్లేదు. మరో ఏడాది లాగించేస్తే.. ఎంచక్కా ఏ ఆఫర్ల సమయంలోనో కొత్త ఫోన్ కొనుక్కోవచ్చు” వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన స్మార్ట్‌ఫోన్ విషయంలో చాలామంది యూజర్ల అభిప్రాయం దాదాపు ఇలానే ఉంటుంది. కేవలం చూడ్డానికి, వాడ్డానికి మాత్రం స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుందా? మరి అప్‌డేట్స్ మాటేంటి? అసలు అప్‌డేట్స్ పూర్తిగా నిలిచిపోతే వచ్చే ఇబ్బందులేంటో కూడా తెలుసుకోవాల్సిందే. అంతేకాదు ఎప్పటికప్పుడు స్మార్ట్‌ఫోన్‌ను మార్చే ఉద్దేశం లేనివారైతే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకుందాం.



# మీ ఫోన్‌కు అప్‌డేట్లు ఆగిపోయినా వాడుతున్నారా?

## ఇవి తెలుసుకోవాల్సిందే!


స్మార్ట్‌ఫోన్ వాడే వారికి రెండు రకాల అప్‌డేట్స్ వస్తుంటాయి. ఒకటి ఆండ్రాయిడ్ అప్‌డేట్స్. రెండోది సెక్యూరిటీ అప్‌డేట్స్. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు దాదాపు ఏడాదికోసారి ఓఎస్ అప్‌డేట్స్ విడుదల చేస్తుంటాయి. దీనికి ఒకటి కంటే ఎక్కువ %+దీ% డేటా అవసరం అవుతుంది. సెక్యూరిటీ అప్‌డేట్స్ అనేవి నెల నెలా వస్తుంటాయి. వీటికి కొన్ని ఎంబీల డేటా అవసరం పడుతుంది. యాపిల్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్లను రిలీజ్ చేస్తూ ఉ ంటుంది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఓఎస్ అప్‌డేట్స్‌ను ఆపేసిన కొన్నాళ్లకు సెక్యూరిటీ అప్‌డేట్లను నిలిపివేస్తాయి. అప్‌డేట్లు వస్తున్నా డేటా ఖర్చయిపోతుందన్న కారణంతో కొందరు తమ స్మార్ట్‌ఫోన్‌ను అప్‌డేట్ చేయకుండా వదిలేస్తుంటారు. అలాంటి వారూ ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.

### ఆండ్రాయిడ్ అప్‌డేట్స్

కొత్త కొత్త ఫీచర్లతో గూగుల్ సంస్థ.. ఓఎస్ అప్‌డేట్స్‌ను విడుదల చేస్తుంటుంది. ప్రస్తుతం ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ 15తో వస్తున్నాయి. చాలా ఫోన్లలో ఆండ్రాయిడ్ 14 నడుస్తోంది. అప్‌డేట్ చేసుకున్న ప్రతిసారీ కొత్త లుక్, ఫీచర్లు యూజర్లను పలకరిస్తుంటాయి. గూగుల్ రిలీజ్ చేసిన ఓఎస్ అప్‌డేట్‌ను.. మొబైల్ తయారీ కంపెనీలు తమ యూఐకి అనుగుణంగా చిన్న చిన్న మార్పులతో యూజర్లకు విడుదల చేస్తుంటాయి. శాంసంగ్ అయితే వన్‌యూఐ, వన్‌ప్లస్ అయితే ఆక్సిజన్ ఓఎస్, షావోమి అయితే హైపర్ ఓఎస్.. ఇలా అన్నమాట. ఒకప్పుడు ఒకట్రెండు అప్‌డేట్స్ మాత్రమే అందించేవి. ఇప్పుడు చాలావరకు కంపెనీలు నాలుగైదు ఓఎస్ అప్‌డేట్స్ ఇస్తామని హామీ ఇస్తున్నాయి. పిక్సల్ ఫోన్లకు దాదాపు ఏడేళ్ల పాటు గూగుల్ ఓఎస్ అప్‌డేట్స్‌ను ఇస్తోంది. శాంసంగ్, యాపిల్ సంస్థలు సైతం (ఫోన్లను బట్టి) ఐదారేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్ ఇస్తామని చెబుతున్నాయి. ప్రస్తుతం మీ ఫోన్‌లో ఏ వెర్షన్ రన్ అవుతోందో తెలియాలంటే మీ ఫోన్ సెట్టింగ్స్‌లోని అబౌట్ ఫోన్‌లోకి వెళితే అక్కడ చూపిస్తుంది.

### ఆగిపోతే నష్టం ఏంటి?

ఇంతకుముందు చెప్పుకున్నట్లు కంపెనీ హామీ ఇచ్చిన ఓఎస్ అప్‌డేట్స్ అయిపోయాక ఇకపై కొత్తగా ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వవు. అంతమాత్రాన ఫోన్ పనిచేయకుండా ఏమీ ఆగిపోదు. కానీ, ఆండ్రాయిడ్‌లో వచ్చే కొత్త కొత్త ఫీచర్లు నిలిచిపోతాయి. ఇంకా కొన్నాళ్లు ఆగితే యాప్ డెవలపర్లు పాత ఫోన్లకు తమ సపోర్టును నిలిపివేస్తాయి. వాట్సప్ వంటి సంస్థలు ఏటా సపోర్టును నిలిపివేసే ఫోన్ల జాబితాను విడుదల చేస్తుంటాయి. ఎస్‌బీఐ సైతం ఆండ్రాయిడ్ 12కు ముందున్న ఆండ్రాయిడ్ వెర్షన్లకు సపోర్ట్‌ను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. కాబట్టి ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్స్ ఆగిపోయిన వెంటనే కాకపోయినా.. కొన్నాళ్లకైనా కొత్త ఫోన్ కొనాల్సిందేనన్నమాట!






### అప్‌డేట్స్ నిలిచిపోతే..?


సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ఆర్థిక మోసాల నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి ఈ సెక్యూరిటీ అప్‌డేట్స్ ఎంతో కీలకం. డేటా చౌర్యం, హ్యాక్‌లు, సైబర్ దాడుల నుంచి రక్షించడంలో వీటిదే కీలక భూమిక. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో జరిపే దాడుల నుంచి ఈ సెక్యూరిటీ అప్‌డేట్లు మనల్ని కాపాడతాయి. ఈ సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిచిపోయినా.. వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడంలో విఫలమైనా సైబర్ నేరగాళ్లకు స్వయంగా మనమే ద్వారాలు తెరిచినవాళ్లం అవుతాం.

### కొనుగోలు చేసేటప్పుడే..

మనలో చాలామందికి స్మార్ట్‌ఫోన్‌ను తరచూ మార్చే అలవాటు ఉంటుంది. మరికొందరు మాత్రం ‘నడిచినంత కాలం చూద్దాంలే’ అనే ధోరణిలో ఉంటారు. కాబట్టి ఫోన్ కొనేటప్పుడే మీరు ఎన్నాళ్ల పాటు ఫోన్ వాడాలనుకుంటున్నారనే దానిపై స్పష్టత ఉండాలి. దీర్ఘకాలం ఫోన్ వాడేవారైతే ఎక్కువ ఆండ్రాయిడ్, సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇచ్చే ఫోన్లు ఎంచుకోవడం మంచిది. మన్నికైనా స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌ను ఎంచుకోవడమూ ముఖ్యమే. ముఖ్యంగా ఆఫర్‌లో తక్కువకు దొరుకుతోందని ఒకట్రెండేళ్ల క్రితం ఫోన్లను కొనుగోలు చేస్తే.. ఆ మేరకు అప్‌డేట్లను కూడా కోల్పోతున్నామన్న విషయాన్ని గమనించాలి.

### సెక్యూరిటీ అప్‌డేట్స్

దీర్ఘకాలం పాటు మీ ఫోన్‌ను ఎలాంటి అవాంతరాలూ లేకుండా వాడుకోవాలంటే సెక్యూరిటీ అప్‌డేట్స్ కీలకం. గూగుల్ నెలవారీ సెక్యూరిటీ అప్‌డేట్లను విడుదల చేస్తుంటుంది. భద్రతాపరమైన లోపాలు తలెత్తినప్పుడు మధ్యలో కూడా ఈ సెక్యూరిటీ అప్‌డేట్లు వస్తుంటాయి. సాధారణంగా ఓఎస్ అప్‌డేట్స్ ఆగిపోయిన ఒకట్రెండేళ్లు సెక్యూరిటీ అప్‌డేట్లు కొనసాగుతాయి. మీ ఫోన్‌కు ఎన్నేళ్లు సెక్యూరిటీ అప్‌డేట్స్ కొనసాగిస్తామనేది ఫోన్ కొనుగోలు సమయంలోనే కంపెనీ చెబుతుంది.



# మూత్రపిండాలు ఇలా క్షేమం



శరీరంలో ఏ కారణంగా వ్యర్థాలు పేరుకుపోయినా వాటి దుష్ప్రభావం ముందు కిడ్నీల పైన పడుతుంది. అందుకే కిడ్నీలు సక్రమంగా పనిచేయాలంటే, శరీరంలోని అన్ని అవయవాలూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఒక్కో అవయవానికీ శక్తినిచ్చే సహజ సిద్ధమైన కొన్ని ప్రత్యేక ఆహార పదార్థాలు తీసుకోవాలి. అలాంటి ఆహార పదార్థాల్లో కొన్ని...

**నిమ్మ:** అన్ని కాలాల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉండే వాటిల్లో నిమ్మకాయ ఒకటి. ఎక్కువ మంది అందులోని విశేషాలను పెద్దగా పరగణనలోకి తీసుకోరు. నిజానికి, శరీరంలోని కలుషితాలను బయటికి పంపడంలో నిమ్మకాయ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ పరగడుపున ఒక నిమ్మకాయ రసాన్ని, నీళ్లలో కలిపి తాగితే శరీరంలోని మలినాలన్నీ తొలగిపోతాయి. శరీర బరువును తగ్గించడం నిమ్మ కలిగి ఉండే మరొక గొప్ప గుణం.

**యాపిల్:** దీనిలో విటమిన్లు, లవణాలు, పీచుపదార్థం ఎలాగూ ఉంటాయి. వీటితో పాటు యాపిల్‌లో ఉండే ఫైటో కెమికల్స్ శరీర వ్యర్థాలను చాలా వేగంగా బయటికి పంపిస్తాయి. విటమిన్-సి చర్మాన్ని కూడా ఆరోగ్యంగా మారుస్తుంది.

**బెర్రీ పండ్లు:** స్ట్రాబెర్రీ, బ్లాక్ బెర్రీ, బ్లూ బెర్రీ... ఈ జాతి పండ్లన్నింటిలోనూ సి విటమిన్, పీచుపదార్థం సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లలో ఉండే ఫ్యాటీ యాసిడ్ శరీరం బరువును అదుపులో ఉంచుతుంది.

**పైనాపిల్:** ఈ పండుతో కీళ్ల సమస్యల వల్ల వచ్చే వాపు తగ్గడంతో పాటు, గాయాలు కూడా త్వరగా మానతాయి.



# మెగ్నీషియం లోపిస్తే...

మన శరీరానికి అత్యవసరమైన ఖనిజం మెగ్నీషియం. దీనివల్ల మనకు శక్తి లభిస్తుంది. ఇది శరీరంలోని ఎంజైమ్‌ల పనితీరును క్రమబద్ధీకరిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. హార్మోన్స్ సమతుల్యాన్ని కాపాడుతుంది. చక్కని నిద్ర వచ్చేలా చేస్తుంది. ఎముకలు బలంగా ఉండాలన్నా, నాడీ వ్యవస్థ చక్కగా పనిచేయాలన్నా శరీరానికి మెగ్నీషియం కావాలి. శరీరంలో మెగ్నీషియం లోపిస్తే ఆకలి ఉండదు. వికారంగా ఉంటుంది. గుండె కొట్టుకునే వేగంలో మార్పులు వచ్చి నీరసంగా అనిపిస్తుంది. కంటిచూపు మందగిస్తుంది. కండరాలు పట్టేసినట్లు అనిపిస్తాయి. రక్తపోటు పెరుగుతుంది. మనం తీసుకునే ఆహార పదార్థాల నుంచే మెగ్నీషియం లభిస్తుంది. అలా లభించనప్పుడు మూత్రపిండాలు తమ వద్ద వున్న మెగ్నీషియంను వినియోగిస్తాయి. కానీ ఇది అంత శ్రేయస్కరం కాదు. తృణధాన్యాలు, పప్పులు, గింజలు, జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు, వేరుశనగ, పచ్చి బఠాణీలు, ఖర్జూరాల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. కాయగూరలు, ఆకుకూరలు, అత్తిపండ్లు, అరటి పండ్లు, అవకాడో, క్యాబేజీ, బ్రౌన్ రైస్, ఓట్స్, సీ ఫుడ్, మొలకలు వంటివి తరచూ తినడం వలన మెగ్నీషియం లోపాన్ని అధిగమించవచ్చు.

శరీరంలో మెగ్నీషియం స్థాయి ఎక్కువైతే డయేరియా, కడుపునొప్పి వంటివి బాధిస్తాయి. ఒక రోజుకి పురుషులకు 400 మిల్లీగ్రాములు, మహిళలకు 300 మిల్లీగ్రాముల మెగ్నీషియం సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు.

# మొటిమలను దాచేద్దాం



ముఖం మీద మొటిమలను దాచడానికి మేకప్ వేసుకునేటప్పుడు కొన్ని మెలకువలు పాటించాలి. లేదంటే మొటిమలు మరింత స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది. మొటిమలను దాచే మేకప్ మెలకువలు ఇవే!

**మాయిశ్చరైజర్:** మేకప్ చర్మం మీద సమంగా అంటుకోవాలంటే, మొదట ముఖాన్ని శుభ్రంగా కడిగి, మాయిశ్చరైజర్ పూసుకోవాలి. జిడ్డు చర్మం కలిగిన వాళ్లు మాయిశ్చరైజర్ వాడకూడదు.

**ప్రైమర్:** మేక్‌పకు ముందు అనుసరించవలసిన చిట్కా ఇది. మేకప్ ఉత్పత్తులు చర్మంలోకి ఇంకిపోకుండా ప్రైమర్ తోడ్పడుతుంది. హెచ్చుతగ్గులు లేకుండా మేకప్ చర్మం మీద పరుచుకోవడానికి వీలుగా, ప్రైమర్ చర్మాన్ని సిద్ధం చేస్తుంది.

**కరెక్టర్:** మొటిమలను కరెక్టర్‌తో కనిపించకుండా చేయవచ్చు. ఇందుకోసం ఎర్రగా ఉండే మొటిమల మీద ఆకుపచ్చని కరెక్టర్ అద్ది, పైన కన్‌సీలర్ అద్దుకోవాలి. ఇలా చేయడంవల్ల మొటిమ ఎరుపు రంగు తగ్గి, చర్మంలో కలిసిపోతుంది. మొటిమ ఎరుపు రంగులో లేకపోతే, నేరుగా కన్‌సీలర్‌నే అద్దవచ్చు. కన్‌సీలర్‌ను మొటిమ మీద అద్దాలే తప్ప, రుద్దకూడదు.

**లిక్విడ్ ఫౌండేషన్:** బ్రష్ లేదా మేకప్ స్పాంజ్‌తో ముఖం మీద ఫౌండేషన్‌ను వేసుకోవాలి. అంటే ముఖం మీద ఫౌండేషన్ చుక్కలుగా అద్ది, బ్రష్ లేదా స్పాంజ్‌తో ముఖాన్ని అద్దినట్టు చేస్తూ, ముఖమంతా పరుచుకునేలా చేయాలి.

**మేకప్ సెట్టింగ్:** ఫౌండేషన్ పూసుకున్న తర్వాత కొన్ని నిమిషాలు ఆగాలి. ఆ తర్వాత ప్రెస్‌డ్ లేదా లూజ్ పౌడర్‌ను అద్దుకోవాలి. తర్వాత ఫినిషింగ్ స్ప్రే కూడా వాడుకోవచ్చు.

**మచ్చలను దాచాలంటే... :** ఫేస్ ప్రైమర్‌తో మేకప్ మొదలుపెట్టాలి. తర్వాత ప్రైమర్, కన్‌సీలర్, అంతిమంగా ఫౌండేషన్, లూజ్ పౌడర్ వాడాలి. మచ్చలు నల్లగా లేదా ఎర్రగా ఉంటే, కలర్ కరెక్టర్‌ను వాడుకోవచ్చు.



# పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే..!

పెరిగే పిల్లలకు పోషకాహారం తప్పనిసరి. శారీరక ఎదుగుదలతోపాటు పిల్లల మానసిక వికాసానికి నిపుణులు సూచిస్తున్న ఆహార పదార్థాలు ఇవే...

పిల్లలు బడికి వెళ్లే ముందు ఉడికించిన గుడ్డు తినిపించాలి. కేరట్, బీట్‌రూట్ ముక్కలు జత చేసిన ఆమ్లెట్ కూడా మంచిదే. దీనివల్ల శరీర పెరుగుదలకు కావాల్సిన ప్రోటీన్ అందుతుంది.

ఓట్స్‌ను ఉడికించి దానికి దానిమ్మ గింజలు, స్ట్రాబెరీ ముక్కలు చేర్చి తినిపించవచ్చు. వీటివల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది.

ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో బాదం, కాజు, పిస్తా, వాల్‌నట్, డ్రై అంజూర్, ఖర్జూరం లాంటివి తినిపించడం వల్ల పిల్లలు పొడవుగా పెరుగుతారు. రోగనిరోధక శక్తి కూడా లభిస్తుంది.

బడి నుంచి ఇంటికి రాగానే రాగి జావ పెట్టడం మంచిది. దీనివల్ల నీరసం, అలసట తగ్గి పిల్లలు ఉత్సాహంగా ఉంటారు.

ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంలో ఆకు కూరలు, పప్పు దినుసులు, నెయ్యి చేర్చి తినిపించాలి. వీటివల్ల కాల్షియం, ఇతర పోషకాలు అంది ఆరోగ్యంగా పెరుగుతారు.

ఇడ్లీ, దోశ, శాండ్‌విచ్, పన్నీర్‌తో తయారుచేసిన వంటకాలు తినిపించడంవల్ల తక్షణ శక్తి లభిస్తుంది.

ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గ్లాసు పాలు తాగించాలి. భోజనంలో మజ్జిగను చేర్చాలి. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు కూరగాయయలు ఉడికించి తయారుచేసిన సూప్ తాగించవచ్చు. వీటివల్ల పిల్లల శరీరంలో నిర్జలీకరణ ఏర్పడదు.

కాలానుగుణంగా లభించే యాపిల్, అరటి, జామ, ద్రాక్ష, మామిడి పండ్లను పిల్లలచేత తినిపించాలి. అప్పుడే వారికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు అందుతాయి. తరచూ పల్లీలు, బెల్లం, నువ్వులు పెడితే రక్తహీనత లాంటి సమస్యలు రావు.

చిక్కుళ్లు, బఠానీలు, మొలకలను తినడం అలవాటు చేయాలి. బ్రకోలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమాటా, దోస, కీర లాంటి కూరగాయలను ఆహారంలో చేర్చి పిల్లలకు పెట్టడం మంచిది.

# అశ్విన్‌కి 'పద్మ' అవార్డు..

## నెట్టింట మాజీల కామెంట్లు వైరల్!



కేంద్ర ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌కు పద్మశ్రీ పురస్కారం వరించింది. అతడికి శుభాకాంక్షలు చెప్పే క్రమంలో మాజీ క్రికెటర్ సుబ్రమణియన్ బద్రినాథ్‌కు మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్ చిన్నపాటి క్లాస్ తీసుకోవడం గమనార్హం. సోషల్ మీడియాలో వారిద్దరి సంభాషణ వైరల్‌గా మారింది. అసలేం జరిగిందో తెలుసుకోవాలంటే ఇది చదివేయాలి.. "పద్మశ్రీ పురస్కారం అందుకొన్న తొలి తమిళనాడు క్రికెటర్ అశ్విన్‌కు శుభాకాంక్షలు. కుర్రాళ్లకు అంతకుమించిన మార్గదర్శి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎంతో గర్వంగా ఉంది. ఈ అవార్డుకు పూర్తిగా అర్హుడు" అని బద్రినాథ్ పోస్టు చేశాడు. దానికి స్పందించిన మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్ ఓ పొరపాటు సరి చేస్తూ పోస్టులు పెట్టారు. "వెంకట్రాఘవన్ తొలి తమిళనాడు క్రికెటర్. 2003లోనే ఆయనకు ఈ పురస్కారం వచ్చింది. ఒకవేళ క్రీడాకారుల విషయానికొస్తే ఎంఏ గోపాలన్ మొదటి వ్యక్తి " అని సరిచేశారు. వెంటనే స్పందించిన బద్రినాథ్.. "నా అజ్ఞానానికి క్షమాపణలు కోరుతున్నా. వివరణ ఇచ్చినందుకు ధన్యవాదాలు" అని పోస్టు చేశాడు. "అదేం లేదు. అది అజ్ఞానం కాదు. 2003లో నువ్వు పిల్లాడివి. అది మిస్ అయిందంతే" అని రామన్ సమాధానం ఇచ్చాడు.






# భారత అమ్మాయిల జోరు..

## వరుసగా నాలుగో మ్యాచ్‌లో విజయం

**కౌలాలంపూర్:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత విజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత జట్టు.. ఆదివారం సూపర్ సిక్స్ గ్రూప్-1లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్‌ను 20 ఓవర్లలో 64/8కే కట్టడి చేసిన టీమ్ఇండియా.. ఈ స్వల్ప లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 7.1 ఓవర్లలో ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (40బీ 31 బంతుల్లో 8 ఫోర్లు) అదరగొట్టింది. భారత్ విజయానికి చేరువయ్యాక త్రిష ఔటైంది. సానికా చాల్కే (11బి) పరుగులు చేయగా.. నిక్కీ ప్రసాద్ (5బి) విన్నింగ్ షాట్ కొట్టింది. కమలిని (3) పరుగులకే వెనుదిరిగింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో (జనవరి 28) స్కాట్లాండ్‌తో తలపడనుంది. బంగ్లా జట్టులో స-ుమైయా అక్తేర్ (21బి) టాప్ స్కోరర్. జన్నాటుల్ మౌవా (14) పరుగులు చేసింది. ఫహోమిదా చోయా 2, ఎవా 2, సాదియా ఇస్లామ్ 5, సుమైయా అక్తర్ 5, అశిమా 7, నిశిత 6 పరుగులు చేశారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ 3 వికెట్లు.. షబ్నామ్, జోషిత, త్రిష తలో వికెట్ పడగొట్టారు.

# రంజీ మ్యాచ్‌లో విరాట్ ఆడతాడా?

## డీడీసీఏ స్పెషల్ ఆఫర్!

దేశవాళీ క్రికెట్‌లోకి భారత స్టార్ ఆటగాళ్లు అడుగు పెట్టారు. రంజీ ట్రోఫీలో టీమ్ఇండియా సారథి రోహిత్ శర్మతో పాటు యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ ఆడారు. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన గిల్ ఆ తర్వాత పుంజుకొని సెంచరీ బాదాడు. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా 12 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఎలైట్ డివిజన్‌లో మరో రౌండ్ మ్యాచ్‌లు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరగనున్నాయి. తొలి రౌండ్‌లోనే విరాట్ కోహ్లీ బరిలోకి దిగుతాడని అంతా భావించారు. కానీ, మెడ నొప్పి కారణంగా ఆడలేదు. దీంతో రెండో రౌండ్‌కు తప్పకుండా వస్తాడని దిల్లీ క్రికెట్ సంఘం చెబుతోంది. అందుకు తగినట్లుగానే ఏర్పాట్లనూ చేసేస్తోంది. ఇప్పటి వరకూ కోహ్లీ నుంచి సంకేతాలు మాత్రం రాలేదు. అరుణ్ జైట్లీ స్టేడియంలో రైల్వేస్‌తో దిల్లీ తలపడనుంది. ఇప్పటికే గత మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసిన దిల్లీ ఇప్పుడు విరాట్‌పై ఆశలు పెట్టుకుంది. ఆ జట్టు సారథిగా ఉన్న ఆయుష్ బదోని ఒక్కడే రాణించగా.. రిషభ్ పంత్ చేతులెత్తేశాడు. ఇప్పుడు 13 ఏళ్ల తర్వాత దేశవాళీ బరిలోకి దిగుతున్న విరాట్ కోహ్లీని చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున వస్తారని డీడీసీఏ అంచనా వేస్తోంది. దీంతో భద్రతను పెంచాలని నిర్ణయించింది. సుమారుగా 10వేల మందికిపైగా ప్రేక్షకులు వస్తారని.. దీంతో నార్త్ ఎండ్, ఓల్డ్ క్లబ్ హౌస్‌ను ఓపెన్ చేయాలని నిర్ణయించినట్లు కథనాలు వస్తున్నాయి. అవసరమైతే అదనపు సీటింగ్‌ను సిద్ధం చేయనుంది. టికెట్ల అవసరం లేకుండా.. ప్రతి ఒక్కరికీ ఫ్రీ ఎంట్రీ ఇవ్వనుంది.




# సినర్‌దే ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్

**మెల్‌బోర్న్:** వరల్డ్ నంబర్ వన్ అయిన యానిక్ సినర్ (ఇటలీ) వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ సాధించాడు. ఈ 23 ఏళ్ల డిఫెండింగ్ ఛాంపియన్ ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6-3, 7-6 (4), 6-3 తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)ని మట్టికరిపించాడు. సినర్‌కు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో వరుసగా రెండు టైటిళ్లు సాధించిన నాలుగో ఆటగాడిగా సినర్ రికార్డు సృష్టించాడు. సినర్ కంటే ముందు ఆండ్రీ అగస్సీ, రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్ వరుసగా రెండుసార్లు విజేతలుగా నిలిచారు. ఫైనల్ మ్యాచ్ తొలి సెట్‌లో సినర్, జ్వెరెవ్ హోరాహోరీగా తలపడ్డారు. ఒకదశలో 3-3 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ, ఆ తర్వాత సినర్ చెలరేగి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్‌లో జర్మనీ ఆటగాడు పుంజుకున్నట్లు కనిపించాడు. 4-3తో లీడ్‌లోకి దూసుకెళ్లాడు. ఇద్దరూ వరుసగా పాయింట్లు సాధించడంతో స్కోరు 6-6తో సమం అయింది. టై బ్రేకర్ ఆరంభంలో జ్వెరెవ్ ఆధిక్యంలో నిలవగా.. సినర్ క్రమంగా పుంజుకుని రెండో సెట్‌ను గెలిచి ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. మూడో సెట్ ఆరంభంలో దూకుడుగా ఆడి గట్టిపోటీ ఇచ్చిన జ్వెరెవ్.. తర్వాత డీలా పడిపోయాడు. దీంతో మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌లోనూ అతను ఓటమిపాలయ్యాడు. అంతకుముందు యూఎస్ ఓపెన్ 2020 ఫైనల్, ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ 2024లో జ్వెరెవ్‌కు చేదు అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే.






### అంతర్జాతీయ క్రికెట్‌లో

# వర్క్‌లోడ్ భిన్నం..

## నితీశ్ ఇంకా పిల్లాడే: చోప్రా

ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ నుంచి తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి వైదొలిగాడు. చెన్నై వేదికగా నిన్న రెండో టీ20 మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్ కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయం కావడంతో అతడు సిరీస్‌కే దూరమైనట్లు బీసీసీఐ వెల్లడిచింది. నితీశ్ స్థానంలో శివమ్ దూబెను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ విభిన్నంగా ఉంటుందని.. దాని కోసం కఠినంగా శ్రమించాల్సిన అవసరం ఉందని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. శివమ్ దూబె ఎంపిక కూడా సరైందేనని పేర్కొన్నాడు. "నితీశ్ కుమార్ సిరీస్ నుంచి వైదొలిగాడు. ఏమైందనే అనుమానం రావడం సహజమే. అయితే, అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ విభిన్నం. దేశవాళీతో పోలిస్తే ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. ఒకవైపు వర్క్‌లోడ్.. మరోవైపు ఒత్తిడిని హ్యాండిల్ చేయాలి. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌లో నితీశ్ ఆడాడు. నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. మైదానంలో ప్రతి టెస్టు ఆడేటప్పుడు కనీసం మూడు రోజులపాటు ఉన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్... ఇలా ప్రతి విభాగంలో తనదైన పాత్ర పోషించాడు. ఇప్పటికే చాలా అలసిపోయాడు. అతడు ఇంకా చిన్న పిల్లాడే. సుదీర్ఘంగా ఆడేందుకు అతడి శరీరం సిద్ధంగా ఉండదు. గాయం నుంచి కోలుకుని రావడానికి కాస్త సమయం పడుతుంది" అని చోప్రా తెలిపాడు.

### దూబె ఎంపిక సరైందే..

"నితీశ్ కుమార్ దూరం కావడంతో అతడికి బదులు శివమ్ దూబె ను మేనేజ్‌మెంట్ జట్టులోకి తీసుకుంది. ఇది మంచి నిర్ణయమే. అతడిని తీసుకున్నారు? అని కొంతమంది అడగొచ్చు. టీ20 ప్రపంచ కప్‌లో గెలిచిన భారత జట్టులో అతడు సభ్యుడు. ఆ ఫైనల్‌లో కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఎందుకు ఇలా చేశారని ఎవరూ అడగలేదు. మిగతావారితో పోలిస్తే దూబె ఎక్కువగా వార్తల్లో నిలవడు. అందుకే, అతడిని అంతా మరిచిపోయారు. ఇప్పుడు మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. రింకు సింగ్ కూడా అందుబాటులో ఉండటం లేదు. రమణ్ దీప్‌కి అవకాశం ఇచ్చారు. అయితే, దూబె తుది జట్టులోకి వస్తాడని భావిస్తున్నా" అని తెలిపాడు.

# 'మోచ్ఛ మూడ్'లో కృతిశెట్టి

ఉప్పెన చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది బ్యూటీఫుల్ హీరోయిన్ కృతిశెట్టి. మొదటి సినిమాతోనే ఈ నటి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఓ ముద్ర వేసుకుంది. అబ్బాయి కలల రాణి అయిపోయింది. కృతి క్యూట్ లుక్స్, ఇన్నోసెంట్ ఫేస్, అద్భుతమైన నటనకు జనాలు ఫిదా అయ్యారనడంలో అతిశయోక్తిలేదు. తర్వాత ఈ బ్యూటీకి పలు అవకాశాలు వచ్చినప్పటికీ.. అందులో కొన్ని ఆడలేదు. బుచ్చిబాబు తెరకెక్కించిన ఉప్పెన, శర్వానంద్ సరసన మనమే, రామ్ పోతినేనితో ది వారియర్ తో పాటు మరిన్ని మూవీల్లో నటించి మెప్పించింది. తెలుగులోనే కాకుండా ఈ బేబమ్మ అజయంతే రాండమ్ మోషణం అనే చిత్రంతో మలయాళంలో కూడా నటించి తన సత్తా చాటింది. ఈ మూవీలో టోవినో థామస్ కథానాయకుడిగా నటించాడు. ఈ ఏఆర్ఏం చిత్రానికి భారీ రెస్పాన్స్ లభించింది. ఇదంతా పక్కన పెడితే.. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు సినిమా అవకాశాలు తగ్గినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం అభిమానులతో టచ్‌లో ఉంటూనే ఉంటుంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికన బేబమ్మ తన లేటెస్ట్ ఫొటో షూట్ ను అభిమానులతో పంచుకుంది. హాట్ లుక్స్ పిక్స్ పంచుకోవడమే కాకుండా దీనికి మోచ్ఛ మూడ్ అంటూ ఓ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పిక్స్ వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు.





# 'సంక్రాంతికి వస్తున్నాం' @260 కోట్లు

## ఆగని జోరు.. అదిరే వసూళ్లు

'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ ఈ పెద్ద పండగకు ప్రేక్షకుల ముందుకు వచ్చారు వెంకటేశ్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదలై హిట్‌ను సొంతం చేసుకుంది. తాజాగా దీని వసూళ్లను చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటి వరకు రూ.260 కోట్లు రాబట్టినట్లు తెలిపింది. త్వరలోనే రూ.300 కోట్లు వసూళ్లు చేసే అవకాశం ఉందని టీమ్ పేర్కొంది. విడుదలై రెండు వారాలు గడుస్తున్నా.. గత 24 గంటల్లో బుక్‌మైషోలో లక్షా 70వేల టికెట్స్ అమ్ముడైనట్లు మూవీ యూనిట్ తెలిపింది. విడుదలైన నాటి నుంచి థియేటర్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తోన్న ఈ సినిమా ఆంధ్ర, సీడెడ్, నైజాం ప్రాంతాల్లో ఐదో రోజు అత్యధిక కలెక్షన్లు రాబట్టిన తెలుగు సినిమాల జాబితాలో రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ సంక్రాంతికి వస్తున్నాం విడుదలై విశేష స్పందన సొంతం చేసుకుంటోంది. అక్కడ ఈ సినిమా వెంకటేశ్ కెరీర్‌లోనే ఆల్‌టైమ్ వసూళ్లు సాధించింది. నార్త్ అమెరికాలో ఇప్పటి వరకు 2.6మిలియన్ డాలర్లను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే అక్కడ మూడు మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉన్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇప్పటి వరకు నమోదైన తెలుగు సినిమాల రికార్డులను ఈ చిత్రం బ్రేక్ చేయడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్ ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. మరోవైపు సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న టీమ్ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపింది. ప్రముఖ నగరాల్లో సక్సెస్ మీట్‌లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో జనవరి 26న భీమవరంలో ఈ విజయోత్సవం జరగనున్నట్లు నిర్మాతలు తెలిపారు.



# పెళ్లిపై జాన్వీ కపూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇక ఈ భామ వ్యక్తిగత విషయానికి వస్తే.. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండేకు మనవడైన శిఖర్ పహారియాతో డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీళ్లిద్దరూ కలిసి వేకేషన్స్‌కి వెళ్లిన ఫొటోలు వీడియోలు కూడా బయటకు వచ్చాయి. అయితే ఈ రిలేషన్ పై ఈ బ్యూటీ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. ఇటీవల బాలీవుడ్‌లోని ఓ షోలో ఈ ముద్దుగుమ్మ తన పెళ్లి డ్రీం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. అయితే ఇంటర్వ్యూలో భాగంగా యాంకర్.. నీ పెళ్లి తర్వాత లైఫ్ ఎలా ఉండాలి అని నువ్వు అనుకుంటున్నావు అని అడిగితే.. దానికి జాన్వీ స్పందిస్తూ.. "నేను పెళ్లి చేసుకొని తిరుమల తిరుపతిలో సెటిల్ అవ్వాలి. ముగ్గురు పిల్లలతో ఉండాలి. రోజూ అరటి ఆకుల్లో తినాలి. రోజూ గోవిందా గోవిందా అని వింటూ ఉండాలి. మణిరత్నం సాంగ్స్ వినాలి. మా ఆయన లుంగీలో ఉండాలి. ఎందుకంటే అది చూడటానికి రొమాంటిక్‌గా ఉంటుంది" అని చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్.



# నాకు ఇంకా ఏమి కావాలి

ఆర్ ఎక్స్ 100 సినిమాతో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది హీరోయిన్ పాయల్ రాజ్ పుత్. అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కి బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు కొల్లగొట్టిన ఈ మూవీతో పాయల్ ఓవర్ నైట్ ఫుల్ ఫేమ్ సంపాదించుకుంది. ముఖ్యంగా కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ అయిపోయింది. ఆ తర్వాత కూడా ఈ హాట్ బ్యూటీకి మరిన్ని మంచి అవకాశాలు వచ్చాయి. మధ్యలో పలు సినిమాలు ఫ్లాప్ టాక్ దక్కించుకున్నప్పటికీ.. తర్వాత మంగళవారం చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వెంకటలచ్చిమి సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీ పాయల్ మొదటి పాన్ ఇండియా సినిమా అని చెప్పుకోవచ్చు. ముని దర్శకత్వం వహిస్తోన్న ఈ మూవీని రాజా ఎన్ ఎస్ చౌదరి నిర్మిస్తున్నారు. పాయల్ రాజ్ పుత్ మెయిన్ రోల్‌లో కనిపించనుంది. ఈ హాట్ బ్యూటీ సినిమాల విషయం పక్కన పెడితే.. తాజాగా పాయల్ సోషల్ మీడియాలో అదిరిపోయే ఫొటోలు ఫ్యాన్స్ తో పంచుకుంది. "చీర-చిరునవ్వులు.. నాకు ఇంకా ఏమి కావాలి" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. సింపుల్ శారీలో పాయల్ రాజ్ పుత్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.